

నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
ఆదివారం 26, నవంబర్ 2023



# మానుకోట సిద్దిపేట కంటే బాగుంది

**సమైక్యవాదుల వారసులను ఓటుతో తరమండి**
**-శంకర్ నాయక్ మాట కొంచెం కరుడుగా ఉంటుంది మనిషి చాలా మంచోడు**
**-ఇది ప్రచార సభన లేక విజయ యాత్రన**
**-మాను కోట రోడ్ షోలో మంత్రి హరీష్ రావు**

**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్25,మేజర్ న్యూస్ (సూర్య):** మానుకోట సిద్దిపేట కంటే బాగుందని,నాకు మానుకోటకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోకు భారీగా కార్యకర్తలు నాయకులు హాజరై ఆట పాటలతో కోలాటాల నడుమ పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఉద్యమ సమయంలో సమైక్య పాలకులు మానుకోటకు వస్తే మీరందరూ అగ్గి రవ్వలై సమైక్య పాలకులపై మండి పడ్డారని గుర్తు చేశారు.ఆనాడు దండయాత్రకు వచ్చిన సమైక్యవాదులను తరిమికొట్టిండ్రు మీరు..ఇయ్యాల అదే దండయాత్రకు సమైక్యవాదుల వారసులు మాల్లోస్తున్నారని వాళ్ళను మీ ఓటుతో దరిదాపుల్లో లేకుండా తరమండన్నారు. ఈ ప్రచార సభకు హాజరైన జనం ను చూస్తేంటే ప్రచార సభ లెక్క లేదని విజయ యాత్ర లెక్క ఉందన్నారు.మానుకోట గడ్డపై సగర్వాంగా గులాబీ జెండా ఎగురబోతుందన్నారు.



2 లో..

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని మీడియా తూచా తప్పకుండా పాటించాలి

**ఎన్నికల సాధారణ పరిశీలకులు రత్నాకర్ ఝూ**



2 లో..

# ములుగు పీఠం ఎవరికీ దక్కేనో

- భరిలో కాంగ్రెస్, బారాస, భాజపా ప్రధాన పార్టీలు
- ప్రజాసేవ నన్ను గెలిపిస్తోంది అంటున్న దనసరి సీతక్క
- అభివృద్ధి నన్ను గెలిపిస్తుంది అంటున్న బడే నాగజ్యోతి
- నెల రోజులుగా హెూరాహెూరీ ప్రచారం

2 లో..







# ములుగు పీఠం ఎవరికీ దక్కేనో



గంగారం/ములుగు ఎమ్మెల్యే మేజర్ న్యూస్ (సూర్య) నవంబర్ 25 : ములుగు అనగానే మనకు గుర్తుకు వచ్చేది దట్టమైన అడవులు, కొండలు, కోనలు, కీకారణ్య అడవి. అభం శుభం తెలియని ఆదివాసులు. ముందుగా గుర్తుకు వచ్చేది శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవత లు గుర్తుకు వస్తాయి. రెండు దశాబ్దాల ముందుకు వెళితే అదే అడవిలో దశాబ్దాల పాటు ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలో ఉంచుకున్న రాడికల్స్ ప్రస్తుత మావోయిస్టులు గుర్తుకు వస్తాయి. ఇలాంటి దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న ఏకైక శాసన సభ నియోజకవర్గం ములుగు. ఇది 1952 ఏర్పడింది. నాడు ఇది జనరల్ స్థానం కనుక 1952, 1957 లో పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ పార్టీ, 1962 లో కాంగ్రెస్, 1967,1972 లో ఇండిపెండెంట్ అభ్యర్థి, 1978, 1983 లో కాంగ్రెస్ లు గెలవగా 1985 లో ఎన్ టీ ఆర్ స్థాపించిన టిడిపి నుండి అజ్మీరా చందూలాల్, 1989 లో కాంగ్రెస్ నుండి పోరిక జగన్నాయక్, 1994 లో చందూలాల్, 1996, 2004 లో పోదెం వీరయ్య లు గెలుపొందారు. 2009 లో 25ఏళ్లుగా నక్సలైట్ గా పనిచేసి లొంగిపోయిన దనసరి సీతక్క ఏ అనసూయ తెలుగుదేశం పార్టీ నుండి గెలిచారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ పూర్తయిన తర్వాత కొత్త రాష్ట్రం లో ఉద్యమ స్ఫూర్తితో టీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి అజ్మీరా చందూలాల్ 16 వేల ఓట్లతో గెలుపొందారు.

2018 సంవత్సరానికి ఎన్నికల్లో తెరాస ఈ నియోజక వర్గంలో అత్యధికంగా నివసించే ఆదివాసీ ప్రజలు సాగు చేసుకుంటున్న పోడు రైతులకు న్యాయం చేయలేదని, పైగా హారితహారం పేరుతో లక్షలాది ఎకరాల భూమిని లాక్కున్నారు. పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వలేదని ఆదివాసీ ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు ఐక్యంగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన తమ కులానికి చెందిన దనసరి సీతక్క ను అత్యధికంగా 22671 ఓట్లతో మెజారిటీ తో గెలిపించుకున్నారు. సీతక్క తనదైన ప్రత్యేక శైలిలో సామాన్యులకు అందుబాటులో ఉండి నియోజకవర్గం అంతటా కలియ తిరిగి ప్రజా సమస్యల పట్ల స్పందించడం జరిగేది. మహమ్మారి కరోనా కాలం లో ప్రతి గ్రామంలో తిరిగి కరోనా రోగులకు మందులు, నిత్యావసర వస్తువుల, కూరగాయలు పండ్లు పంపిణీ చేశారు. చలికాలంలో పేదలకు దుప్పట్లు, వరద ప్రాంతాల్లో పర్యటించి బాధితులను సహాయం అందించడంలో సీతక్క ఓటర్లకు దగ్గరైంది.

ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సీతక్క నులగైనా ఓడించాలని సీఎం కేసిఆర్ ఈ సారి ఎన్నికల్లో నేపథ్యం కలిగిన, నక్సలైట్ ఉద్యమంలో పాల్గొనిఅమరుడైన బడే నాగేశ్వర్ రావు కూతురు బడే నాగజ్యోతి కి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేయాలని భావించి టికెట్ ఇచ్చారు. అభివృద్ధి మంత్రం తో నాగ జ్యోతి, ప్రజాసేవే లక్ష్యంగా సీతక్క లు ప్రచారంలో దూసుకు పోతున్నారు.

**సీతక్క అనుకూల, ప్రతికూల అంశాలు**

1. ఏ పరిస్థితిలో కూడా అనర్గళంగా మాట్లాడగలరు.
2. అజ్ఞాతంలో పని చేసేటప్పుడు ఎక్కువ మంది తో ప్రజా సంబంధాలు.
3. పది సంవత్సరాలుగా ఎమ్మెల్యే గా పని చేసిన అనుభవం
4. పోడు సమస్యపై అసెంబ్లీలో ప్రస్నిచడం, ప్రతి రోజూ ప్రజలకు అండగా ఉండడం.
5. కరోనా, వరదల సమయంలో గూడెం గూడెం తిరగడం.
6. నియోజకవర్గంలో ప్రతి పెళ్లికి, పంక్షన్ కు, దినకర్మలకు హాజరై తనకు తోచిన సాయం చేయడం.
7. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వేయడం.


**నాగజ్యోతి కి అనుకూల, ప్రతికూల అంశాలు**

1. అభివృద్ధే లక్ష్యంగా ప్రచారం, తన తండ్రి తో ప్రజల పరిచయాలు.
2. ములుగు జిల్లా, రేవన్యూ డివిజన్, ఫైర్ స్టేషన్, మెగా హాస్పిటల్ ఏర్పాటు.
3. ప్రచారంలో తన చుట్టూ స్థానికేతరులు ఉండడం
4. సొంతపార్టీ నాయకులు పార్టీని వీడడం.
5. సర్పంచ్ గా, జెడ్పీటీసీ గా ప్రజలకు అందుబాటులో లేకపోవడం.
6. ఇటీవల కేసిఆర్ బహిరంగ సభ ఏర్పాటు చేయడం.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని మీడియా తూచా తప్పకుండా పాటించాలి

**ములుగు, సూర్యప్రతినిధి**
**నవంబర్ 25 (మేజర్ న్యూస్)**

ఎన్నికల ప్రవర్తన నియమాలను ప్రింట్ , ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా తూచా తప్పకుండా పాటించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు రత్నాకర్ ఝా అన్నారు. శనివారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ను (ఎం.సీ.ఎం.సీ)ను, ఎన్నికల సాధారణ పరిశీలకులు రత్నాకర్ ఝా, ములుగు అసెంబ్లీ నియజకవర్గ రిటర్నింగ్ అధికారి అంకిత్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు రత్నాకర్ ఝా మాట్లాడుతూ ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటి పై తక్షణమే స్పందించడం జరుగుతుందని లోకల్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్లు, టెలివిజన్ ఛానెల్లు, స్థానిక కేబుల్ నెట్వర్క్ లు,



సోషల్ మీడియా, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహించే సమయంలో సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలు ఇతర ప్రాంతాలో జరిగిన వీడియోలు ఇక్కడ జరిగినట్లు ప్రచారం చేయడం, పాత వీడియోలను ప్రచారం చేయడం, ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ప్రజలను అయోమయానికి గురి చేసే విధంగా అసత్యాలు వదంతులు ప్రచారం చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటి (యం.సి.యం.సి) పర్యవేక్షిస్తునదని రిటర్నింగ్ అధికారి అంకిత్ తెలిపారు. వాట్సాప్ గ్రూప్ లలో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా అడ్మిన్లు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అసత్యాలు ప్రసారం చేసినట్లయితే అడ్మిన్ లపై ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకొనిబడునని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల సీసీ కెమెరాల రికార్డింగ్ కేంద్రంను ఆయన తనిఖీ చేశారు. ముందుగా జిల్లాకు విచ్చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులకు రత్నాకర్ ఝా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ వసంతరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి యండి రఫిక్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంసిఎంసి కమిటీ మెంబర్ ఎస్. శ్రీధర్, కొత్తపల్లి ప్రసాద్ రావు, ఈడిఎం దేవిందర్, ఎస్. సత్యనారాయణ నాయబ్ తహశీల్దార్, సోషల్ మీడియా ఇంచార్జి సయ్యద్ అబ్దుల్ రహీం, ఎస్.భవిత సీనియర్ అసిస్టెంట్, సురేష్, శ్రీనివాస్, ఫిరోజ్ పాషా, బి.వెంకటేశ్వర్లు అడ్మిన్ అసిస్ట తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట సిద్దిపేట కంటే బాగుంది





శంకర్ నాయక్ మాట కొంచెం కటువుగా ఉంటుంది కానీ మనిషి చాలా మంచోడని మానుకోట అభివృద్ధి చేయాలనే తప్పనతో సీఎం కేసీఆర్ ను ఒప్పించి మానుకోటలో మెడికల్ కాలేజీ, 300 పడకల ఆసుపత్రి, ఇంజనీరింగ్ కళాశాల, హార్టికల్చర్ యూనివర్సిటీ లను తెచ్చడన్నారు. మహబూబాబాద్ పట్టణాన్ని అందంగా అభివృద్ధి చేశాడ న్నారు.గెలిసినంక ఇంకెన్నో మంచి పనులు చేయబోతుండన్నారు.

ఈ మానుకోట గడ్డ కోసమే నా జీవితం అంకితం
– ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్

ఈ మానుకోట గడ్డ కోసమే నా జీవితం అంకితం చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్ అన్నారు.తనను ఆశీర్వదించేందుకు విచ్చేసిన నా మానుకోట అశేష కుటుంబ సభ్యులకు నేను జీవితాంతం రుణపడి ఉంటాన్నారు.నన్ను విజయపథనా నడిపిస్తూన్న నా ప్రజలకు ఈ గెలుపు అంకితం చేయబోతున్నాని తెలిపారు.

కసాయి కాంగ్రెసును, జూట మాటల బిజెపికి ఘోర పరాజయం తప్పదన్నారు. నవంబర్ 30న ఎన్నికలు, డిసెంబర్ 03న ఫలితాలు ఆ తరువాత కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల పరారు.ఈ కార్యక్రమంలో గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, మున్సిపల్ చైర్ పర్సన్ రామ్మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ ఫరీద్, యువ నాయకుడు యాళ్ళ మురళీధర్ రెడ్డి,గాదె రవి, ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు ,పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.



# మురళి నాయక్ గెలుపు కోసం విస్తృత ప్రచారం



డిసెంబర్,నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య):సీపీఐ,తెలంగాణ జన సమితి పార్టీలు బలపరిచిన మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీ నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరుతూ అమీనాపురంలో కాంగ్రెస్, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలను తెలియపరుస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు, కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,ఎంపీటీసీ అంబటి లక్ష్మీ, ఉప సర్పంచ్ అరిద్రపు శ్రీను, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎన్ అశోక్ స్టాలిన్, అమీనాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి, సీపీఐ అమీనాపురం గ్రామ కార్యదర్శి దాసరి లింగస్వామి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, కేసముద్రం మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నేతాజీ, అమీనాపురం గ్రామ ఉపాధ్యక్షులు జన్ను కట్టయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల రవి, ప్రధాన కార్యదర్శి యార సాగర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొనకటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఇనుముల కర్ణాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చోప్పరి శరత్, సీపీఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు మంద చిన్న, అనిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రం శెట్టి అశోక్, శేకిడి సతీష్, యార సాగర్,శేకిడి వెంకన్న, యూత్ కాంగ్రెస్ సభ్యులు, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలతో ప్రజలకు భరోసా

**- ప్రజా బంధు రాంచంద్రు నాయక్ గెలుపు తథ్యం**

**- కాంగ్రెస్ తోనే పేదల జీవితాల్లో వెలుగులు**

**-భూక్య తండా గ్రామ ఇన్చార్జి మాలోత్ బిక్కు నాయక్**



మరిపెడ, నవంబరు 25,మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణకు మంచి రోజులు రాబోతున్నాయని, పేదల బతుకులకు ఇందిరమ్మ రాజ్యంలోనే భరోసా ఉంటుందని, వచ్చే ఎన్నికల్లో డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంచంద్రునాయక్ కు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మరిపెడ మండల భూక్య తండా గ్రామ ఇన్చార్జి మాలోత్ బిక్కు అన్నారు. శనివారం ఆయన కార్యకర్తలతో కలిసి భూక్య తండా గ్రామపంచాయతీ కస్నా తండా లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా తండాల్లో ప్రజలకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరిస్తూ ముందుకు సాగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిస్తే మహిళలకు మహలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.2500, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా బస్సులో ఫ్రీ సర్వీస్, గ్యాస్ సిలిండర్ రూ.500లకు, కరెంటు బిల్లు 200 యూనిట్ల వరకు ఉచితంగా వస్తాయన్నారు. గిరిజన యువతకు ఉద్యోగ ఉపాది అవకాశాలు, విద్యార్థులకు విద్యా భరోసా వంటివి అమలు చేస్తామన్నారు. రైతులకు 2లక్షల రుణమాఫీ, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, రైతు బీమా, కౌలు రైతులకు రూ.15వేలు, ఆటో కార్మికులకు రూ.12వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఏడాదికి అందిస్తామన్నారు. ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటుగా రూ.5లక్షల ఆర్థిక చేయూత అందిస్తామన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ దోపిడి పాలనను చెక్ పెట్టకపోతే పిల్లలకు భవిష్యత్ ఉండదన్నారు. ప్రజా బంధు, యువనేత ప్రజలు కోరే నాయకుడు రాంచంద్రునాయక్ ను గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో తండా నాయకులు మలోత్ చాంప్ల మహిళలు యువ నాయకులు జర్పుల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిని చూసి ఓటేయాలి

**-బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్**



మరిపెడ, నవంబర్ 25,మేజర్ న్యూస్(సూర్య )బీమహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ లో ని మరిపెడ మండలం ఉమ్మడి తాళ్ళ ఊకల్ గ్రామ పంచాయతీలు, బావోజి గూడెం ,రాంపురం, చిల్లంచర్ల,నీలకుర్తి ఉమ్మడి ఎల్లంపేట గ్రామపంచాయతీలో గ్రామాలలో పర్యటిస్తూ అభివృద్ధిని చూసి ఓటెయ్యాలన్నారు. మీకు సేవ చేసే భాగ్యం కలగడం చాలా అదృష్టం. కాంగ్రెస్ కు ఓటు వేస్తే కరెంట్ పోయి, జీవితాలు ఆగం అవుతాయి,కాంగ్రెస్ జూటా మాటలు, తప్పుడు ప్రచారం చేస్తుంది, కాంగ్రెస్ బిజెపిల మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దన్నారు.బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తే ఉమ్మడి తాళ్ల ఊకల్ గ్రామపంచాయతీని మండల కేంద్రముగా ప్రకటిస్తానని హామీ ఇచ్చారు.సౌభాగ్య లక్ష్మి పథకం కింద మహిళలకు 3000 రూపాయలు, ప్రతి పౌరుడికి 5 లక్షల ఉచిత బీమా, దివ్యాంగులకు విడతల వారీగా 5016వరకు పెన్షన్ పెంపు, మహిళలకు 400కే గ్యాస్ సిలిండర్, రైతుబంధు పెంపు వంటి పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అందించబోతుంది,అలాంటి వారితో అప్రమత్తంగా ఉండాలి.అభివృద్ధిని చూసి ఆలోచించి అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టాలన్నారు మంచి చేస్తున్న ప్రభుత్వాన్నే మళ్ళీ కొనసాగించేందుకు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి. కాంగ్రెస్,బీజేపీ కుట్రలు నమ్మొద్దు,మన ఊరు బలం బలగం నవంబర్ 30వ తేది న చూపించాలి.బిఆర్ఎస్ అభ్యర్థి డిఎస్ రెడ్యా నాయక్ కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి,నియోజకవర్గ బిడ్డగా రెండు చేతులు జోడించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నాను.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రామసహాయం సత్యనారాయణ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ చాపల యాదగిరిరెడ్డి, మాజీ ఓడిసిఎంఎస్ మహేందర్ రెడ్డి,మరిపెడ ఎంపీపీ అరుణ రాంబాబు,జడ్పిటిసి శారద రవీందర్, టిఆర్ఎస్ నాయకులు రాంలాల్, ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్లు ఎంపీటీసీలు పార్టీ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యలక్ష్మి, శ్రీలక్ష్మి ఐకెపి సెంటర్లలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నర్సింహుల పేట నవంబర్ 25 సూర్య మేజర్ న్యూస్ రాజ్యలక్ష్మి శ్రీలక్ష్మి ఐకెపి సెంటర్లలో వడ్ల కేంద్రాలు ప్రారంభం. శనివారం మండలంలోని ముంగిమడుగు, వంతడపల గ్రామాలలో ఐకెపి సెంటర్ల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఏపీఎం వీరయ్య మాట్లాడుతూ మట్టి,తాలు, తేమ, లేకుండా శుద్ధిచేసిన వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. కనీస మద్దతు ధర ప్రభుత్వం ఏ గ్రేడ్ వడ్ల ధర క్వింటాలకి 2203 రూపాయలు, బి గ్రేడ్ వడ్ల కింటాలకి ధర 2183రూపాయలు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం వీరయ్య,సీసీలు సత్యనారాయణ, సమ్మయ్య, సమైక్య అధ్యక్షురాలు కొమరమ్మ, ఏవో రామకృష్ణ, భీముడు, మాల్సుర్, మంగమ్మ, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి సంపూర్ణ మద్దతుతెలిపిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పీరయ్య



నెల్లికుదురునవంబర్ 25మేజర్ న్యూస్(సూర్య) ఎస్సీ వర్గీకరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాధ్యత తీసుకున్నందుకుగానుబిజెపికి సంపూర్ణ మద్దతుతెలుపుతున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుగ్గిల్లపీరయ్య అన్నారు.శనివారంమండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులుచందు రాజు యాదవ్ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పీరయ్య విలేకరులతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాల మాదిగల తరఫున మందకృష్ణ మాదిగపోరాటం చేస్తున్నవిషయం తెలిసిందే,ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో ఒక బహిరంగ సభలో ప్రధానమంత్రినరేంద్ర మోడీ మాల మాదిగల తరఫునఎస్సీ వర్గీకరణపై బాధ్యత తీసుకున్నట్లు ప్రకటించడంతో ఎస్సీలు భారతీయ జనతా పార్టీకిసంపూర్ణ మద్దతు తెలిపాలని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను పట్టించుకోలేదని,10 సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వంమాదిగలకు ఎలాంటిశాఖలు అప్పగించకుండా అనగదొక్కిందని అలాంటి ప్రభుత్వాలనుమన ప్రోత్సహించకుండా తరిమికొట్టాలని అన్నారు.మాల మాదిగలప్రతి ఒక్కరుబిజెపికి ఓటు వేసిఅత్యధిక మెజారిటీతో హుస్సేన్ నాయక్ ని అసెంబ్లీ అభ్యర్థిగా గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు రాత్తిరామ్ తండా ఎంపీటీసీ గుగులోతు మదన్ లాల్,బిజెపి మండల ఇన్చార్జినాను నాయక్,సుందర్ నాయక్,శివ సాయి గౌడ్,గోధుమల హరికృష్ణ,తోట రమేష్,తో పాటు తదితరులు

# ఇనుగుర్తి గడ్డపై నుండి సవాల్ విసిరిన మంత్రి సత్యవతి రాథోడ్





**రేవంత్ రెడ్డి ఓ 420..ఓటుకు నోటు కేసులో దొంగ**

ఇనుగుర్తి నవంబర్ 25 మేజర్ న్యూస్( సూర్య): చారిత్రాత్మక ఇనుగుర్తి గడ్డపై నుండి కాంగ్రెస్ నేతలకు సవాలు విసురుతున్న రైతుల కోసం ఎవరేం చేశారో ప్రజలందరికీ తెలుసు, ఈ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పక్క హైట్రిక్ సాధించడం ఖాయమని రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి, బిఆర్ఎస్ మానుకోట నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ సత్యవతి రాథోడ్ కాంగ్రెస్ నేతలపై హాట్ కామెంట్ చేశారు. శనివారం మండల కేంద్రంఇనుగుర్తిలో ఎన్నికల ప్రచారంలోపాల్గొని సాధారణ మహిళలాగా ఓటర్లనుఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం జరిగిన కార్నర్ మీటింగ్లో రేవంత్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. మూడు గంటలు కరెంటు ఇవ్వాలన్నా కాంగ్రెస్కు ఓటేద్దామా 24 గంటలు కరెంటు కావాలన్నా బిఆర్స్ పార్టీకి ఓటేద్దాము ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఈ గడ్డబిడ్డ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సంపూర్ణ సహకారంతో ఇనుగుర్తి మండలాన్ని సాధించామని, బిఆర్ఎస్ అభ్యర్థి శంకర్ నాయక్ ను గెలిపిస్తేఅభివృద్ధిలో ఈ మండలం అగ్రగామను నేర్పుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ....మానుకోట జిల్లా సాధించడం శంకర్ నాయక్ సచ్చుడో,ఎంతోమంది ఉద్యమకారులు ఇనుగుర్తి సాధన కోసం ఉద్యమం చేసిననేడు పార్టీలో ఉండకపోవడం దురదృష్టకరమన్నారు. నియోజకవర్గంలోనే మోడల్ ఇనుగుర్తిగా తీర్చిదిద్దే బాధ్యత నాదేననిహామీ ఇచ్చారు తొలుత ఇనుగుర్తిమాజీ ఎమ్మెల్సీ ఘండు సావిత్రమ్మ,గాయత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీ వద్దిరాజు కిషన్ తో కలిసి గ్రామంలో ప్రచారం నిర్వహించగా డప్పు చప్పులు కోలాటాలు మహిళలు మంగళారతులతో ఘన స్వాగతం పలికారు టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ శాతం పెంచేందుకు సరికొత్త వరవడికి నాంది పలకాలి

**–జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్**

మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 25,మేజర్ న్యూస్ (సూర్య):విద్యాధికులు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు పరిపాల కులను ఎంపిక చేసుకోవడంలో విచక్షణతో అత్యధికమంది ఓటు హక్కు వినియోగించుకొని సరికొత్త వరవడికి నాంది పలకాలని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టులో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఓటు హక్కు నమోదు పెంచడంలో భాగంగా చేపట్టిన స్వీప్ కార్యక్రమాన్ని జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంకతో కలిసి ప్రిన్సిపల్ జడ్జి పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా ప్రిన్సిపల్ జడ్జి మాట్లాడుతూ ఓటింగ్ శాతం పెంచేందుకు చేపడుతున్న కార్యక్రమాల పట్ల జిల్లా ఎన్నికల అధికారి కృషిని ప్రశంసించారు.సమభావంతో చేపడుతున్న స్వీ ప్ కార్యక్రమాలు ప్రజలను ఆలోచింప చేస్తున్నాయన్నారు.విద్యావంతులే ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నారని జగమెరిగిన సత్యం గా పేర్కొన్నారు. కానీ ఇది




రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం అని నిర్లక్ష్యం వహిస్తే సమాజం నష్టపోతుందన్నారు.
దేశం నాకేమిచ్చిందని ప్రధానం కాదని నేనేమి చేశాను అన్నదే ఆలోచించాలన్నారు.జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాస్యుల కంటే నిరక్షరాసులే ఓటు హక్కును వినియోగించు కుంటున్నారని ఇది సమాజానికి సిగ్గుచేటుగా భావించాలన్నారు. ఓటు వేయడం అనేది సామాజిక బాధ్యతగా గుర్తుంచుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలలోనే ఓటు వేసేందుకు నిర్లక్ష్యం చూపుతున్నారని అందుకే స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ స్వీప్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో స్వీప్ ప్రచార స్టిక్కర్లను ఆవిష్కరించారు. తెలంగాణ సాంస్కృతిక సారథులు తమ కళా ప్రదర్శన ద్వారా ఓటు హక్కు నమోదు పై కార్యక్రమంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటస్వామి న్యాయవాదులు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీకి మద్దతుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ...



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య)భారతీయ జనతా పార్టీకి మద్దతుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ఆదివారం 11.00 గంటలకు హంటర్ రోడ్ నందుగల శ్రీ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించే సభకు బిజెపిఎస్సీ మోర్చా నాయకులు, ప్రతీ ఎస్సీ సోదర సోదరీమనులు పాల్గొని జయవంతం చేయాలని వరంగల్ తూర్పు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్ది ఎర్రబెల్లి ప్రదీప్ రావు కోరారు. వారికి ఆహ్వానం పలుకుతూ ఓ సిటీ నందు క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీకి మద్దతుగా మంద క్రిష్ణ మాదిగ ఆదివారం పాల్గొనే సభకు భారీగా ఎస్సీ సోదరులు, బిజెపి ఎస్సీ మోర్చ నాయకులు అందరూ తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రధాని మోడీ ప్రకటించడం శు భపరిణామన్నారు. మంద క్రిష్ణ మాదిగ పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) గత 30 ఏళ్లుగా మంద క్రిష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాడుతోంది. గత మూడు దశాబ్దాలుగా జరిగిన ప్రతి పోరాటంలో బీజేపీ వారికి అండగా నిలుస్తోందన్నారు. ఎమ్మార్పిఎస్ పోరాటం న్యాయమైనదని తాము భావిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాదిగలను విరోధులుగా చూశాయన్నారు. ఎస్సీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నారని ఆరోపించారు. అంబేద్కర్ స్వప్నాన్ని బిజెపి నెరవేరుస్తుందన్నారు. సామాజిక న్యాయంపై బీజేపీ మాత్రమే గ్యారంటీ ఇస్తుందని అన్నారు.

# సిరంశెట్టి చందు నమోదు చేసుకున్న చోట ఓటు హక్కు లేదు

**–సోషల్ మీడియా ఫిర్యాదుకు స్పందించిన రిటర్నింగ్ అధికారి అలివేలు**



మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 25,మేజర్ న్యూస్(సూర్య): సిరం శెట్టి చందు నమోదు చేసుకున్న చోట ఓటు హక్కు లేదని మహబూబాబాద్ రిటర్నింగ్ అధికారి అలివేలు తెలిపారు.సోషల్ మీడియా లో వచ్చిన వార్త ఆధారంగా స్పందిస్తూ కేసముద్రం మండలం కు చెందిన సిరంశెట్టి చందు వీరి ఓటు పార్ట్ నెంబర్ 85 అమీనాపురం, ఓటర్, సీరియల్ నెంబర్ 304 నందు నమోదై ఉన్నది.వీరి యొక్క ఓటు పీడబ్ల్యుడి క్రింద మార్క్ అయి ఉన్నది. వీరికి ఈసీఐ జారీ చేసిన హెూం ఓటింగ్ క్రింద ఓటు ఇవ్వలేదని సోషల్ మీడియా ద్వారా తెలిపి ఉన్నారు.కానీ వీరు అమీనాపురం గ్రామం కేసముద్రం నందు నివాసం ఉండుట లేదని మహబూబాబాద్ మండలంలో నివాసం ఉంటున్నారని విచారణలో తేలినది మరియు వీరు హెూమ్ ఓటింగ్ కు ఎలాంటి దరఖాస్తు గానీ హెూం ఓటింగ్ సంబంధించి నవంబర్ 8, వరకు బిఎల్ఓ లకు ఎలాంటి సమాచారం కానీ అందజేయలేదని విచారణలో తెలిసినది.పిడబ్ల్యుడి వారు కానీ 80 సంవత్సరములు పైబడిన వారు కానీ ఎవరైతే సమాచారం ఇచ్చినారో వారికి మాత్రమే హెూమ్ ఓటింగ్ కల్పించినట్లు తెలిపారు.ఈ విషయంలో క్రింది అధికారులు ఎవరైనా అలసత్వం వహించినట్లు తేలితే వారిపై కఠినమైన చర్యలు చేపడతామని మహబూబాబాద్ రిటర్నింగ్ అధికారి అలివేలు తెలిపారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

సంగెం: నవంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని గవిచర్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు శనివారం ఆ పార్టీ కీ రాజీనామా చేసి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాకుబ్,ఎంపీటీసీ గూడా సంపత్ రెడ్డి ల ఆధ్వర్యంలో పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా రేవూరి ప్రకాష్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుందని, మరో 8 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, బిఆర్ఎస్ పార్టీ బూటకపు మాటలను నమ్మవద్దని, మనం గెలవడం ఖాయమని రేవూరి ధీమా వ్యక్తం చేశారు.
పార్టీలో చేరిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ముప్పు రమేష్,బూత్ కన్వీనర్ బేరోజు రాజన్న,తెలంగాణ ఉద్యమకారుడు ఎం.డి సముద్దిన్, మరియు గౌడ సంఘం కార్యదర్శి గుల్లపెల్లి వెంకటేశ్వర్లు చేరారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గన్నోజు శ్రీనివాస్ చారి, మండల ప్రధానకార్యదర్శి బా షీపాక సదయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కడుదూరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

